# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

**● ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మారం,నవంబర్ 28: బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతి పాలుకాకతప్పదని హెచ్చరించారు. ధర్మారం మండల కేంద్రంలో నిర్వహించిన మహిళల భారీ ర్యాలీకి ఆయన హాజరయ్యారు. డీజేసౌండ్స్ పాటలపై నృత్యాలు చేస్తూ మహిళలు శ్రీరామాలయం నుంచి పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ రస్తా మీదుగా గాంధీ విగ్రహం, గణేశ్‌నగర్ మీదుగా హన్మాన్ గుడి వద్దకు ర్యాలీ తీశారు. జై తెలంగాణ, జై జై తెలంగాణ నినాదాలతో ధర్మారం మార్మోగింది. ర్యాలీకి హాజరైన మహిళలంతా కారు గుర్తుకు ఓటు వేస్తామని నినదించారు. కొప్పుల ఈశ్వర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి మంత్రి ఈశ్వర్ హాజరై అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీలో మాట్లాడారు. అనంతరం నంది మేడారంలో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రకు మంత్రి ఈశ్వర్ కాగా హాజరుకాగా జననీరాజనం పట్టారు. మహిళలు బతుకమ్మలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. నల్ల లింగయ్య పల్లి నుంచి తెలంగాణ తల్లి విగ్రహం మీదుగా జడ్పీ స్కూల్ ఎదురుగా ఉన్న నంది విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో మంత్రి ఈశ్వర్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా ధర్మారం, నంది మేడారంలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనే మన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని చెప్పారు. ఇన్నాళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, ఇప్పుడు పాలిస్తున్న బీజేపీలు ప్రజలకు చేసిం దేమీలేదని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు తమ పాలిత రాష్ట్రాల్లో గ్యారెంటీ స్కీములు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇక్కడ మాత్రం ఆరు గ్యారెంటీలతో మోసం చేసేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ బూటకపు హామీలను నమ్మవద్దని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. తనపై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు పలకడం కూడా తనకు ఇష్టం లేదని పరోక్షంగా లక్ష్మణ్ కుమార్‌పై విమర్శలు సంధించారు ఎన్నికలు అయిపోగానే కనబడకుండా పోయి మళ్లీ 5 ఏళ్లకు ఒకసారి ఎన్నికల సమయంలో వచ్చే అభ్యర్థి మాయ మాటలు నంది మేడారం ప్రజలు అసలే నమ్మవద్దని మంత్రి ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. తనకు ధరించడానికి దుస్తులే లేవని ఆవేదనతో మాట్లాడడం ఆయనకు అలవాటుగా మారిందని అతని జిమ్మిక్కులను ప్రజలు నమ్మవద్దని ఈశ్వర్ కోరారు. కరోనా కాలంలో ప్రజలను ఆదుకోని లక్షణ్ కుమార్ ఇప్పుడు ఈ ప్రాంతానికి వచ్చి మాటలు చెబితే ప్రజలు నమ్మవద్దని ఆయన హితవు పలికారు. తాను నంది రిజర్వాయర్ నిర్మించడంతో రైతులకు, మత్స్యకారులకు ఎంతో మేలు జరిగిందని, పెద్ద చెరువును విస్తరించిన సమయంలో రైతులు పంట నష్టపోతే తాను ప్రభుత్వ నుంచి క్రాప్ హాలిడే కింద రైతులకు పరిహారం ఇప్పించానని ఆయన గుర్తు చేశారు. కోట్లాది నిధులతో గ్రామంలో ప్రధాన రహదారిని విస్తరించి బీటీ రోడ్డు వేయడంగ్రామానికి కొత్త శోభ తీసుకువచ్చానని, రిజర్వాయర్ కింద పల్లె ప్రకృతిని అభివృద్ధి చేశానని, గ్రామంలో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామని, రూ.5 కోట్లతో 30 పడకల దవాఖాన భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. అదే విధంగా నంది రిజర్వాయర్ కింద ఉన్న గంగపుత్రులు, ముదిరాజ్ వీధులకు వరద ముప్పు రాకుండా రూ.3 కోట్ల 7లక్షల నిధులతో ప్రత్యేకంగా డ్రైనేజీ నిర్మాణం చేయడానికి శంకుస్థాపన చేశానని త్వరలో ఆ పనులు ప్రారంభమవుతాయని వివరించారు. గంగపుత్రుల ఆరాధ్య దైవమైన గంగాదేవి గుడిని పూర్తి చేయించే బాధ్యత తనదేనని ఈశ్వర్ హామీ ఇచ్చారు. గ్రామంలో అన్ని వర్గాలకు తాను మేలు చేశానని ప్రజలంతా తనను ఆశీర్వదించాలని, మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అండగా ఉంటానని ఆయన ఇచ్చారు. ఇన్నాళ్లు తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న ఏనాడు ఆ పదవులను గొప్పగా భావించలేదని తాను నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేశానని ఆయన వివరించారు. ధర్మారంలో కరీంనగర్ – కోదాడ రహదారి విస్తరణకు రూ.17 కోట్ల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశానని త్వరలో అట్టి పనులు ప్రారంభమవుతాయని ఈ క్రమంలో ధర్మారం ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కాగా నందిమేడారం అమరేశ్వర ఆలయంలో మంత్రి ఈశ్వర్ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల చిన్న లచ్చయ్య శాలువాతో సన్మానించారు.అనంతరం మంత్రి ఈశ్వర్ జడ్పీ పాఠశాల నుంచి పాదయాత్రలో వెళ్లి ముదిరాజ్ పెద్దమ్మ గుడిలో కొబ్బరి కొయ కొట్టి మొక్కులు సమర్పించి స్థానికులతో మాట్లాడి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ ముత్యాల బలరాంరెడ్డి, సర్పంచులు పూస్కూరు జితేందర్‌రావు,సామంతుల జానకి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, కట్ట సరోజ, విండో వైస్ చైర్మన్ సామంతు రాజమల్లు, మాజీ జడ్పీటీసీ నార బ్రహ్మయ్య, విండో మాజీ చైర్మన్ పీర్ మహ్మద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి,ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు,మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా, మండల కో ఆప్షన్ స భ్యులు ఎండీ సలామొద్దీన్, రఫి, నంది మే డారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాసూరి రాజ్‌కుమార్, ధర్మారం ఉప సర్పంచ్ ఆవుల లత, వార్డు సభ్యులు, నేతలు పొనుగోటి నర్సింగారావు, మోకెనపల్లి రాజమ్మ, సామంతుల నర్సిం గం, దేవి రమణ, మిట్ట భరత్, సాన రాజేందర్, ఆవుల రాజయ్య, మిట్ట సత్తయ్య,పుర్ర గంగ య్య, దూడ రాజు, దూడ రాజలింగు, దూడ రాజ్ కుమార్, మానుపాటి సాగర్,ధర్మాజి నరేశ్, వే ల్పు ల రాజమల్లయ్య,నాడెం శ్రీనివాస్, గాజుల రాజు శ్రీనివాస్, రాజలింగయ్య, దేవి అజయ్, రాజారాం, పోచయ్య, తిరుపతి, ఉదయ్ ఉన్నారు.



మంత్రి ఈశ్వర్‌ను సన్మానిస్తున్న అమరేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చిన్న లచ్చయ్య

# మళ్లీ గెలిపిస్తే మరింత ప్రగతి

పెద్దపల్లి/ ఎలిగేడు నవంబర్ 28: 'రైతుబంధును అడ్డుకున్న కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి.. రైతువ్యతిరేకి రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం నేర్పండి' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చేదిలేదు..సచ్చేదిలేదుకానీ, రైతుల నోట్లో మట్టికొట్టేందుకు యత్నిస్తున్నదని మండిపడ్డారు. ఆ పార్టీకి ఓటువేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, ప్రజలు అధోగతి పాలుకాకతప్పదని హెచ్చరించారు. తనను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. యాభైఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేయలేని ప్రగతిని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ 50 ఏండ్లు వెనక్కి పోతామని హెచ్చరించారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, 24 కరెంట్ ఉన్నాయా? మూడు గంటల కరంట్ సాగుకు చాలని చెబుతున్నది కాంగ్రెస్, నిజంగా 3 కరెంటు సరిపోతుందా? లేదా? రైతులు ఆలోచించాలని సూచించారు. 24 కరెంటు, సాగు నీరందించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పెద్దపల్లి నియోజక వర్గాన్ని తొమ్మిదిన్నరేండ్లలో రూ. 2 వేలు కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేశానని వివరించారు. పెద్దపల్లి బల్దియాలో రూ. 200 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందింది వాస్తవం కాదా? కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పెద్దపల్లికి చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఒకసారి అవకాశం ఇవ్వండని మళ్లీ మొసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అరాచకం పెరుగుతుందన్నారు. పెద్దపల్లిలో కొందరు రియల్టర్లు దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్లకు నష్టం చేసే ఆలోచన లేదని, పట్టణీకరణ పెరుగుతున్న క్రమంలో విశాలమైన రోడ్లు ఉండాల్సిన అవసరముందని చెప్పారు. పెద్దపల్లిలో కూరగాయల మార్కెట్‌ను తరలిస్తామని కాంగ్రెసోళ్లు తప్పుడు మాటలు చెప్పుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని, వెజ్, నాన్ వెజ్ నూతన మార్కెట్‌తో పాటు, ప్రస్తుత మార్కెట్ అధునీకరిస్తామని, మార్కెట్ తరలించే యోచనలేదన్నారు. మాయ మాటలు, తప్పుడు మాటలు చెప్పే కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు. మంచోళ్లెవరో? ముంచటోళ్లేవరో పెద్దపల్లి ఓటర్లకు తెలుసని, మరో మారు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి తప్పదన్నారు. రోడ్ షోలో రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత సీ సత్యనారాయణరెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, ఎంపీపీలు బండారి స్రవంతి శ్రీనివాస్, రేణుకాదేవి, బాలాజీరావు, నూనేటి సంపత్, కూసుకుంట్ల రమాదేవి రాంగో పా ల్‌రెడ్డి, స్రవంతి మోహన్‌రావు జడ్పీటీసీలు గంట రాములు, బొద్దుల లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు రామారావు, ట్రినిటీ చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, నాయకులు వేముల రామ్మూర్తి, ఉప్పు రాజ్‌కుమార్, జ డల సురేందర్, శ్రీనివాస్, మాదిరెడ్డి నర్సింహారెడ్డి, దాసరి చంద్రారెడ్డి, ఇనుగాల అనంతరెడ్డి, లైశెట్టి భిక్షపతి, గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, గాదె మాధవి, కనకలక్ష్మి, శ్రీకాంత్, చందా రమాదేవి, శ్రీధర్, పెద్ద గీతాంజలి, వెంకటేశ్, పైడ పద్మ , నాంసాని సరేశ్, రేవెళ్లి స్వామి, వునుకొండ సు నీల్, బెక్కం ప్రశాంత్, కొయ్యడ సతీష్, సలేంద్ర కొమురయ్య, సలేంద్ర రాములు, పోసాని శ్రీనివాస్, చిట్టవేన వినీత్ కుమార్, రవి, శ్రీను, వాసు, మధు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కనుమరుగే

**● 24 గంటల ఫ్రీ విద్యుత్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే ● మీ బిడ్డగా ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవ చేస్తా ● మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్..**



పుట్టమధుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మంథని రూరల్, నవంబర్ 28: ఆలోచన చేయకుండా కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉచిత కరెంట్ కనుమరుగవుతుందని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని లక్కేపూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే గంటలో ఎకరం నీళ్లు పారుతాయని లెక్కలు వేస్తున్నారని ఆయన తెలిపారు. 24గంటల కరెంటు కావాలో మూడు గంటల కరెంటు కావాలో రైతులు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎరువుల కోసం చెప్పులు లైన్ లో పెట్టడం, కరెంటు కోసం సబ్ స్టేషన్ ల వద్ద ధర్నాలు చేసిన సంఘటనలు మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అలాంటి పరిస్థితులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేండ్ల పాలన, పదేండ్ల ముందు కాంగ్రెస్ పాలనపై బేరీజు వేసుకోవాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ఉండి చేసిన పనులను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పనితీరును గమనించాలని సూచించారు. ఎన్నికలు వచ్చాయంటే నాయకులు వస్తారు అనేకం చెప్తుంటారని, అందులో ని జాలేవి, అబద్ధాలేంటో ఆలోచన చేయాలన్నా రు. ఎవరో ఆగం చేస్తే ఆగమైపోతే మ ళ్లా ఐదేండ్లు మనం గోసపడక తప్పదన్నారు. ఇప్పుడు మనం వేసే ఓటు ఐదేండ్ల మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే మంథ ని ఎమ్మెల్యే పార్టీలు మారే విజయశాంతిని తీసుకువచ్చారని, ఆమె ఏ పార్టీలో ఉంటుందో ఆమెకే తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్‌లో సీఎం అయ్యేదోవరో తెలియదని. ఆపార్టీని ఆదరిస్తే ఆగమ్యగోచరమేనని అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ అద్భుతంగా తయారు చేశారని, రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పారు. అదే విధంగా ప్రతి గృహిణికి మూడు వేలు, పెట్టుబడిసాయం, ఆసరా పింఛన్ల పెంచుతామన్నారు. ఈ పథకాలతో పాటుతాను పుట్ట లింగమ్మట్రస్టు ద్వారా సేవలు అందిస్తానన్నారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి ద్వారా ఇల్లు మంజూరీ చేయించి ప్రభుత్వం మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే వచ్చే సర్పంచ్ ఎన్నికలు తోటగోపయ్యపల్లిలోనే జరుగుతాయని తెలిపారు. నాలుగేండ్లలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి, సేవలు మీ కళ్ల ముందే ఉన్నాయని, మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే మీ కుటుంబసభ్యుడిలా ఐదేండ్లు సేవ చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మిట్ట సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, కిష్టయ్య, ఏగోళపు శంకర్ గౌడ్, తిరుపతి, రవీందర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★ I, TAREEQHA NAYEEM, W/o. Mohammad Akeel, R/o. B2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as TARIKHA NAYEEM, W/o. Mohammad Akeel.
NT-313030

★ I, MOHAMMED AKEEL, S/o. Mohammed Sarwar, R/o. 2-8-18/14/1/A, Amar Nagar, Peddapalli, TS. Changed My Name as MOHAMMAD AKEEL, S/o. Mohammed Sarwar.
NT-313030

★ I, MAZHER ALI, R/o. 7-3-31, Flat No. 204, Kashmeergadda, Karimnagar, TS. Changed My Name as MOHAMMED MAZHAR ALI, S/o. Shaik Ali Ahmed.
NT-313030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194